పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- కాలుష్య రహిత సమాజానికి అందరూ మొక్కలు నాటాలి
- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి
- జిల్లాలో కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం

తాండూరు : అటవీ శాఖ సిబ్బందితో కలిసి మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఆగస్టు 8 : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులోని రాజీవ్ కాలనీతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్థానిక నేతలు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 10వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు నీరజ, ప్రభాకర్‌గౌడ్, నాయకుడు రవూఫ్ ఉన్నారు.

పరిగి : విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులకు చెక్

పరిగి : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని న్యామత్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, మొక్కల పెంపకం అంశాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో విజేతలకు గురువారం మున్సిపల్ చైర్మన్ అశోక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు రవీంద్ర, వెంకటేశ్, కృష్ణ, నాయకులు మీర్ తాహెర్‌అలీ, ఇన్‌చార్జి వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, వైద్య శాఖ ఉద్యోగి వెంకన్న, మెప్మా సీవో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

పెద్దేముల్ : గొట్లపల్లి మోడల్ స్కూల్ మైదానంలో సుమారు 5 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని గొట్లపల్లి, గిర్మాపూర్ గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొట్లపల్లి మోడల్ స్కూల్‌లో విశాలమైన మైదానం ఉన్నందున సుమారు 5 వేల మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏపీవో నర్సింహులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆగస్టు 8, 2025 వరకు మొత్తం 5వేల మొక్కలు సంరక్షించబడి ఉండాలని, మళ్లీ అదే రోజు మొక్కలు నాటుతానని తెలిపారు. మొదటి దఫాలో 40 నుంచి 45 పాఠశాలలు ఏర్పాటు కానుండటంతో తాండూరులోని యాలాల మండలం దౌలాపూర్ గ్రామంలో ఓ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయిస్తామని, అందుకు సంబంధించి ఇప్పటికే స్థల పరిశీలన కూడా జరిగిందన్నారు. అదేవిధంగా రూ.10 కోట్లతో ఓ స్టేడియం కూడా నిర్మిస్తామన్నారు. గొట్లపల్లి మోడల్ స్కూల్‌లో ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాన్ని కూడా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు, ఎమ్మార్వో కిషన్, ఎంపీడీవో జర్నప్ప, నాయకులు ధారాసింగ్, నారాయణ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గాయత్రి, పీఈటీ ప్రశాంత్‌రెడ్డి, ఏపీవో నర్సింహులు, ఈసీ కృష్ణ, ఎంపీవో రతన్‌సింగ్, విద్యార్థులున్నారు.


పెద్దేముల్ : గిర్మాపూర్‌లో మొక్క నాటి నీళ్లు పోస్తున్న తాండూరు మైన్స్ ఏడీ, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ

సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని తాండూరు మైన్స్ ఏడీ, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. మండల ఏపీవో నర్సింహులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో మండల ఏపీవో నర్సింహులు, నాయకుడు రాంరెడ్డి, ఈసీ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వెంకటయ్య, సురేశ్, నవీన్, గోపాల్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి చంద్రప్ప పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

తాండూరు రూరల్ : తాండూరు మండలం అంతారం అర్బన్ పార్క్ ఎదుట స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అర్బన్ పార్క్ వివరాలను ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, తహసీల్దార్ తారాసింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

మీర్‌పేట కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితారెడ్డి

సమస్యలపై ప్రత్యేక దృష్టి

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 8 : కాలనీల్లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముందని మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించారు. రూ.20 కోట్లతో వివిధ పనులు చేపట్టడానికి సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న సమస్యలను గుర్తించి అత్యవసరమైన చోట సాధారణ నిధుల నుంచి కేటాయించేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు ఇచ్చిన సమస్యలపై అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు ఎక్కడ ఎన్ని నిధులు కేటాయించాలో పారదర్శకంగా చూడాలన్నారు. కాలనీల్లో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కరించేలా చూడాలన్నారు. ఎజెండాలో అంశాలవారీగా చర్చించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.

కులకచర్లలో నర్సరీ నుంచి మొక్కలు తీసుకెళుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

మొక్కలు నాటి పరిరక్షించాలి

కులకచర్ల, ఆగస్టు 8 : కులకచర్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కులకచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీలో పెంచుతున్న మొక్కలను తీసుకెళ్లి వివిధ ప్రదేశాల్లో నాటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం తప్పనిసరని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

పరిగిలో కోర్టు ఎదుట ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

పరిగి, ఆగస్టు 8 : జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వరుసగా రెండో రోజు గురువారం పరిగిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ప్రధాన గేటు మూసివేసి ఆందోళన చేపట్టారు. బాధ్యులైన సీఐ, ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భక్తకుమార్, న్యాయవాదులు లింగం, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, అలీమోద్దీన్, రాజేందర్‌గౌడ్, నర్సింహారావు, గౌస్‌పాషా పాల్గొన్నారు.

తాండూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్, కొతలాపూర్, జినుగుర్తి తదితర పాఠశాలల్లో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం – తాండూర్ రూరల్, ఆగస్టు 8

12న స్పాట్ అడ్మిషన్లు

వికారాబాద్, ఆగస్టు 8 : వికారాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన డిప్లొమా ప్రథమ సంవత్సరం సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఖాళీ సీట్లకు ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్ ఈ నెల 12 న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెంత్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 9 నుంచి 11 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, పాలిసెట్ ఎంట్రెన్స్‌లో అర్హత సాధించినవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగినవారు తమ ఎస్సెస్సీ మెమో, టీసీ, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో ఆగస్టు 12న ఉదయం 10 గంటల లోపు కళాశాలకు రావాలన్నారు. సీటు లభించిన విద్యార్థులు ఫీజు రూ.5080, కౌన్సెలింగ్ ఫీజు వెంటనే చెల్లించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

పూడూరు, ఆగస్టు 8 : విద్యార్థులు చదువుతోపాటు మంచి చెడు విషయాలపై అవగాహన కలిగి ఉండాలని చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏది గుడ్ టచ్.. ఏది బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలను ఎవరైనా వేధించినా.. పనిలో పెట్టుకున్నా చైల్డ్ హెల్ప్ లైన్ నం.1098కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని, బాలికలు కూడా ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, జమీల్, మల్లేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఆగస్టు 8 : పేదలకు అధునాతన వైద్యం అందిస్తూ వారి కష్టసుఖాల్లో అనునిత్యం పాలుపంచుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 197 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

కులకచర్ల గ్రామానికి చెందిన బాలముకుందం పరిగి సివిల్ కోర్టు ఏజీపీగా నియమింపడడంతో సన్మానిస్తున్న కులకచర్ల గిరిజన సంఘాల నాయకులు – కులకచర్ల, ఆగస్టు 8

పీఆర్సీ ఫిట్మెంట్ ప్రకటించాలి

వికారాబాద్, ఆగస్టు 8 : ప్రభుత్వం పీఆర్సీ ఫిట్మెంట్ 50% వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం డీఏలు ఇవ్వాలని పీఆర్‌టీయూటీఎస్ వికారాబాద్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బాబ్యానాయక్ అన్నారు. గురువారం బాబ్యానాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వీస్ రూల్స్ తీసుకొచ్చి జేఎల్, డీఎల్, డైట్ లెక్చరర్లు, ఎంఈవో, డిప్యూటీ డీఈవో పోస్టులను టీచర్స్ ప్రమోషన్‌లతో నింపాలన్నారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని, మానిఫెస్టోలో ఉన్నట్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రమేశ్‌షిండే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరేశం మాట్లాడుతూ.. జీవో నం.11, 12లను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ఎం పోస్టులు కల్పించాలన్నారు. 10వేల పీఎస్ హెచ్ఎం పోస్టులను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, ఫిట్మెంట్ 50% పీఆర్సీ ఇవ్వాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

It is here by informed to all the general public my clients 1. Sri J.Ramulu Goud, S/o. J.Sathaiah Goud, 2. S.Ramulu Goud, S/o. S.Kondaiah Goud, 3. G.Pandu Goud, S/o. Mogulaiah Goud, 4. J.Kistaiah Goud, S/o. J.Chandraiah Goud, 5. J.Krishna Goud, S/o. J.Mallaiah Goud, 6. J.Narsimulu Goud, S/o. J.Chandraiah Goud, 7. B.Anjaiah Goud, S/o. B.Narsaiah Goud, 8. J.Buchaiah Goud, S/o. Sayanna Goud, 9. S.Papaiah Goud, S/o. S.Balaiah Goud all are Shankarpally Village, Shankarpally Mandal, Ranga Reddy District, have purchased the open Plot bearing Sy.No. 191/A, Admeasuring 242 Sq.yards, Situated at Shankarpally Village, Shankarpally Mandal, Ranga Reddy Dist., Telangana State. From, Mashetty Ramesh, S/o. Late M.Gnanaiah through Document No. 4887/2004, which Original Sale Deed Document has lost by my clients, If any person or persons Having any Rights title Claims or interest or whatsoever in respect of schedule property may put forth their objections to the under signed with relevant documents with (05) days from the date of publication of this notice any objections received thereafter shall not be entertained and my client will conclude the transaction by getting executed the registered sale deed.

SCHEDULE OF PROPERTY

The below open Plot bearing Sy.No. 191/A, Admeasuring 242 Sq.yards, Situated at Shankarpally Village, Shankarpally Mandal, Ranga Reddy Dist., Telangana State. BOUNDED AS: NORTH: Existing Tadi Shop, SOUTH: Existing Baba Steel Compound Wall, EAST: 25 Feet Wide Road, WEST: Existing Compound Wall S.Veerenders. Hence this Public Notice.

Sd/- B.VENKATESHAM, Advocate
H.No. 5-139/1e, Beside State Bank of India, Hyderabad Road, Shankarpally (V&M), Ranga Reddy District, **Cell: 9440983574.**

గుంతల పరిశీలన

గుంతను పరిశీలిస్తున్న ఏపీవో మల్లికార్జున్

బొంరాస్‌పేట, ఆగస్టు 9 : వనమహోత్సంలో భాగంగా బొంరాస్‌పేట నుంచి బురాన్‌పూర్, గాజులకుంట తండా వరకు తవ్విన 800 గుంతలను ఉపాధి హామీ ఏపీవో మల్లికార్జున్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా 800 మొక్కలు నాటుతామని చెప్పారు. కార్యక్రమంలో టీఏలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నుంచి ఇటీవల పదోన్నతి, బదిలీపై వెళ్లిన అనిల్‌కుమార్, కాశీపతి, శ్రీప్రియ, అనురాధ, లక్ష్మి సీమా ఫర్హీన్‌లను గురువారం పాఠశాలలో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు – బొంరాస్‌పేట, ఆగస్టు 8

పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన బసవరాజు, ఉపాధ్యాయులు వెంకటయ్య, మోయిస్‌ఖాన్, అరుణలను సన్మానిస్తున్న పరిగి మండల నోడల్ అధికారి గోపాల్ – పరిగి, ఆగస్టు 8


తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు నవనీత తదితరులు

తల్లిపాలపై అవగాహన

కులకచర్ల, ఆగస్టు 8 : పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని రాంనగర్ గోప్యా నాయక్ తండా ప్రధానోపాధ్యాయులు నవనీత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మల్లమ్మ అన్నారు. గురువారం కులకచర్ల మండల పరిధిలోని గోప్యానాయక్‌తండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు.

పాఠశాల తలుపులు విరగ్గొట్టిన దుండగులు

బంట్వారం, ఆగస్టు 8 : పాఠశాల తలుపులను విరగ్గొట్టిన సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బొపునారం గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల తలుపులను గుర్తులేని వ్యక్తులు బుధవారం రాత్రి విరగ్గొట్టారు. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు ఈ దృశ్యం అగుపడింది. బుధవారం పాఠశాలకు రంగులు వేసేందుకు వివిధ సామగ్రి రంగులు వచ్చాయి. ఈ నేపథ్యంలో వాటిని దొంగిలించేందుకు తలుపులు విరగ్గొట్టి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. లోపలికి వెళ్లిచూడగా ఎలాంటి వస్తువులు అపహరణ గురికాలేదని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. పాఠశాలకున్న సీసీ కెమెరాలు రాత్రి పని చేయలేదని స్థానికులు చెప్పారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు ప్రధానోపాధ్యాయురాలు అంజమ్మ తెలియజేసినట్లు చెప్పారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Canara Syndicate

ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్
నార్త్ ఆర్ఒ, నారాయణగూడ శాఖ,
కార్యాలయం: టోలిచౌకి I, హైదరాబాద్

స్వాధీనతా ప్రకటన

దిగువ సంతకందారు **కెనరా బ్యాంక్** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 79,43,020.68 (డెబ్బై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఇరవై రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: 1. మెసర్స్ కేసినేని అశోక్ కుమార్** వారిని కోరుతూ **23-05-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **8 ఆగస్టు, 2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 79,43,020.68 (డెబ్బై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఇరవై రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు 23.05.2024 నుండి దానిపై వడ్డీతోసహా సదరు మొత్తం కొరకు **కెనరా బ్యాంక్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ: మధురానగర్ సెక్టార్ II శంషాబాద్ (గ్రామం), శంషాబాద్ మున్సిపాలిటి మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, వార్డ్ మరియు బ్లాక్ నెం.23 వద్ద గల సర్వే నెం.210 నుండి 213లో 816.6 చ.అ. బిల్టప్ ఏరియాతో 150 చ.గజాలు లేదా 125.52 చ.మీటర్లు విస్తీర్ణం ప్లాట్ నెం.14పై ఇంటి నెం.23-68/బి యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం:రోడ్, తూర్పు: ప్లాట్ నెం.13, పడమర: ప్లాట్ నెం.15.

తేది: 08-08-2024, ప్రదేశం: హైదరాబాద్ **అభీకృత అధికారి, కెనరా బ్యాంక్.**